గోలకొండ పత్రిక

సంపాదకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ

Reg. No. H 93

సంపుటి 19 సంచిక: 170 ** 101990 హైదరాబాదు మంగళవారము 12-7-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఖాట్మండ్‌లో అమెరికా వ్యతిరేక ప్రదర్శకుల అరెస్టు

ఖాట్మండ్ జులై 11- ఉత్తరవియత్నాంపై అమెరికన్ బాంబింగుకు నిరసనగా నేపాల్ రాజధాని ఖాట్మండులో అమెరికా రాయబార కార్యాలయము ఎదుట ప్రదర్శనలు చేయాలని బయలుదేరిన 40 మంది విద్యార్థులను పోలీసులు నేడు అరెస్టుచేశారు.

అమెరికన్ సమాచార గ్రంథాలయ వద్దకూడా నిరసన ప్రదర్శనలు చేయాలని గుమికూడిన మూకను పోలీసులు వెంటపడి తెరగొట్టారు ఖాట్మండులో బ్రిటిష్ రాయబార కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శనలకు ప్రణాళిక యత్నించగా గత బ్రిటిష్ వ్యతిరేక నేడు మొదటిసారి జరిగింది.

మహారాష్ట్రలో సీటుఎద్దడిని ఎదుర్కోడానికి ఆర్డినెన్సు జారీ

మధ్యప్రదేశ్ పౌర కేంద్ర మండలి ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. కె. షా రాజధానిలో 9-7-66 నాడు పరిపాలనయములో అంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర రక్షణ సమితి అర్థిక కమిటీలో ప్రసంగించినప్పటి చిత్రం. రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

త్రాగే నీటి ఏర్పాట్లకు ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు

బొంబాయి, జులై 11

బొంబాయితోపాటు మహారాష్ట్రలోని అనేక ప్రాంతాలలో ఏర్పడిన తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొనడానికి నేడు మహారాష్ట్ర ప్రభుత్వము ప్రత్యేక ఆర్డినెన్సును జారీ చేసింది.

మహారాష్ట్రలోని ఏ ప్రాంతములోనైనా నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించడానికి అత్యవసర అధికారాలను సమకూర్చుతున్నట్లు ఈ ఆర్డినెన్సు వెంటనే అమల్లోకి వచ్చింది.

మహారాష్ట్ర అత్యవసర అధికారాల (నీటి సరఫరా క్రమబద్ధీకరణ) ఆర్డినెన్స్ 1966జులై 11వతేదీ నుండి అమల్లోకి వచ్చిన ప్రత్యేక చట్టము రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన అధికారాలను ఇస్తున్నది.

స్థానిక సంస్థల అధికారులుగానీ నీటి సరఫరాశాఖ అధికారులుగాని ఏమునిసిపాల్టీని అయినా అవసరమైతే నీటి సరఫరాను అవుతుపరచడమో లేక తగ్గించి సరఫరా చేయడానికి ఆదేశం ఇవ్వడానికి ప్రభుత్వానికి ప్రత్యేక అధికారాలు సమకూరుతున్నాయి.

వర్షాభావం క్రమముగా తీవ్రమై పోయినందువల్ల రాష్ట్రములో మంచి నీటి కొరతకూడా తీవ్రమై ప్రజల నిత్య జీవితానికి ప్రమాదము ఏర్పడిందని, ఇదివరకెన్నడూ ఎదుర్కొనని అందు బాటులో ఉన్న మంచినీటిని సద్వినియోగము చేసుకోడానికి ఈ ఆర్డినెన్సును పనిలో పెట్టడము అవసరమైనదని మహారాష్ట్ర ప్రభుత్వము స్పష్టీకరించింది.

రాష్ట్ర శాసనసభ సమావేశము లేనందువల్ల ఆత్యంతిక పరిస్థితుల దృష్ట్యా గవర్నర్ ఈ ఆర్డినెన్సును జారీ చేశారు.

లారీ ప్రమాదంలో ముగ్గురి విరణం

హైదరాబాదు, జులై 11

యెల్లెందు నుండి ఖమ్మంకు వెళ్తున్న ఒక లారీ ప్రమాదానికి గురి కావడము మూలంగా అందులోనున్న ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించినట్లు ఇక్కడికి అందిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది.

ఆ లారీడ్రైవరును వెంటనే అరెస్టు చేశారు.

నగరంలో నేడు

రవీంద్ర భారతి మినీ థియేటరులో శ్రీ బాలగంగాధర తిలక్ సంస్మరణ సభ సాయంత్రం 6.30 గంటలకు జరుగుతుంది.

తిలక్ స్మృత్యర్థము యేర్పాటు చేసిన ఈ సభలో శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, శ్రీ దరంజీవి ప్రసంగిస్తారు.

శ్రీ తిలక్ రచించిన 15 కవితలను ప్రత్యేకించి ఈ సందర్భంలో కొందరు యువకులు పఠిస్తారు.

12 మంది గజిటెడ్ ఆఫీసర్లపై డిపార్టుమెంటుద్వారా చర్యలు

1966 మేనెలకు ప్రత్యేకపోలీసు సంస్థ విభాగపు నివేదిక

న్యూఢిల్లీ, జులై 11

దేశీయ వ్యవహారాల మంత్రిత్వశాఖ శాలూకు కేంద్ర నేర పరిశోధన శాఖకు చెందిన ప్రత్యేకపోలీసుసంస్థ విభాగము, దుర్నడత, అవినీతికి పాల్పడినందుకు గాను చర్యలు తీసుకోటానికి, గడచిన మేనెలలో 111 కేసులను ఆయా డిపార్టుమెంటులకు సూచించింది.

12 మంది గెజిటెడ్ ఆఫీసర్లు, 123 మంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన కేసులివి.

సమీక్షా కాలంలో 77 కేసులలో డిపార్టుమెంటుద్వారా శిక్షించడం జరిగింది. 11 మంది గెజిటెడ్ ఆఫీసర్లను, 84 మంది ప్రభుత్వోద్యోగులను శిక్షించారు. ఒక గెజిటెడ్ ఆఫీసరుకు జీతం తగ్గించారు. 10 మందిని వేరువిధముగా శిక్షించడం జరిగింది. నాన్ గజిటెడ్ ఆఫీసర్లలో ఒకరిని ఉద్యోగమునుంచి బర్తరఫ్ చేశారు. ముగ్గురును సస్పెండ్ నుంచి తొలగించారు. ఒకరిని ఉద్యోగం నుంచి తీసివేశారు. ఒకరు ఉద్యోగము రిజైను చేశారు ముగ్గురకు హెచ్చరిక చేశారు. ఒకరికి జీతం తగ్గించారు. ఒకరికి ప్రమోషన్ ఆపేశారు. 87 మందికి ఇంక్రిమెంట్లు ఆపేశారు. 23 మందిని ఇతర పద్ధతులలో శిక్షించారు.

ఇన్‌కంటాక్స్ ఆఫీసరు ఒకరు, హోటల్‌లో తాను ఆక్రమించిన గదులకుగాను అధికారికాతీతమైన సొమ్ము వసూలుచేసి విలియోపించి, హోటల్ యజమానులకు తక్కువజీతపు చెల్లింపు సమాను (80) రూపాయల జాబితాలో అర్థించినందున ఒకవత్సరపాటు ఆక జీతాన్ని జీతపుస్కేలులో రెండు ఇంక్రిమెంట్లు తగ్గించారు.

బ్రాంచ్ పోస్టుమాస్టర్ ఒకరు, 850 విలువచేసే ఇన్‌స్యూర్డు కవరొకదాన్ని ఆకవరుపై వున్న చిరునామా దారునకు కాకుండా మరొకరికి అందజేసినట్లుగా తప్పుతెక్క చూపినందుకు అతన్ని ఉద్యోగంనుండి తొలగించారు.

శ్రీ కె. కామరాజ్ జులై 22న రష్యా ప్రయాణం

మద్రాసు, జులై 11

అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ మద్రాసు పౌరి కాంగ్రెస్ సంస్థ శ్రీ ఆర్. వెంకటాచారి సమేతంగా జులై 22వ తేదీనుండి ఆగస్టు 12వ తేదీ వరకు సోవియటు రష్యా, తూర్పు యూరోపియన్ దేశాలను సందర్శించనున్నారు.

జులై 22వ తేదీన ఢిల్లీనుండి బయలుదేరి మాస్కోచేరి రష్యాలో 9 రోజులు పర్యటించనున్నారు. ప్రస్తుతం నిర్ణయించిన కార్యక్రమంలో తూర్పు జర్మనీ ప్రభుత్వంలో జులై 31 నుండి ఆగస్టు 2 వరకు రొమేనియాలో ఆగస్టు 2వ తేదీ నుండి హంగరీలో హంగరీ 7వ తేదీ వరకు, బల్గేరియాలో 7వ తేదీ నుండి 9వ తేదీవరకు యుగోస్లావియాలో 9వ తేదీ నుండి 12వ తేదీ వరకూ సందర్శించనున్నారు.

రష్యా నుండి నెహ్రూ అవార్డుపొందిన బి. అతిరంగరావు

న్యూఢిల్లీ, జులై 11

రష్యాలో నిర్వహించబడిన ఒక పిల్లల పెంపుల శిబిరములో పాల్గొన్న 5గురు భారతీయ పిల్లలు ఒక నెల రోజులు రష్యాను సందర్శించి తిరిగి వచ్చారు.

మరచిపోలేని టి.వి జ్ఞాపకాలతో తిరిగి వచ్చిన ఈ ముగ్గురు అమ్మాయిలూ ఇద్దరుఅబ్బాయిలూ 1965లో రష్యా నిర్వహించిన పెహరూ అవార్డులు చిత్రకళా పోటీలో విశేషాలు "సోవియటు మిత్రుడికి బాలభారతీయ" పాకు వచ్చినది. ఏం చూపించదలిచామో ఆ ఇతివృత్తముతో పర్యాటు చేయబడిన పోటీలలో పై ఐదుగురు బహుమతులు అందుకొన్నారు.

36 దేశాలనుండి వచ్చిన పిల్లలందరితో మన పిల్లలు కలిసి తిరిగారని దిగ్విజయముతోనే నేడు భారతదేశానికి తిరిగి వచ్చారు.

డాక్టర్ లోహియాను అరెస్టు

ఆగ్రా, జులై 11

సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రామమనోహర్ లోహియాను నేడక్కడ అరెస్టు చేశారు. ఢిల్లీ నుండి తుఫాన్ మెయిల్‌లో రాజా కిమండి రైల్వే స్టేషన్ చేరగానే పోలీసులు శ్రీ లోహియాను అరెస్టు చేయడం జరిగింది.

కన్న ఒక వ్యక్తిగత విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ 144 సెక్షను క్రింద బహిరంగ సమావేశాలు రద్దుచేయబడినప్పటికీ తాను ఆగ్రాపోలు బహిరంగ సమావేశంలో ప్రసంగించదలిచినట్లు ప్రకటించడం జరిగింది. జులై 12వ తారీఖున ఉదయం 11 గంటలకు ఏ విధమైన నిరోధక చర్య క్రింద ప్రవేశపెట్టి ఉన్నా ప్రదర్శనలను నిషేధించడం జరిగింది.

అరెస్టు కావడానికి కొద్ది క్షణాల ముందు నేడు దేశాన్ని పోలీసులు రాజ్యం చేస్తున్నారని దీన్ని నిర్మూలించాలని శ్రీ లోహియా అన్నారు.

శ్రీ లోహియాతో ఎస్.ఎస్.పి. నాయకుడు బిజ్‌రాజ్ సింగ్‌ను, శ్రీయుతులు ముల్తాన్ సింగ్‌ను శివ చరణలాల్, జాతీయ ఆగర్ వాల్ మొదలయిన ఎం ఎల్. ఏ. లను కూడా అరెస్టు చేశారు.

అఖిల భారత స్వర్ణకారుల నిరాహార దీక్షోద్యమం

జులై 25 నుండి పార్లమెంటు ఎదుట

హైదరాబాదు, జులై 11

అఖిల భారత స్వర్ణకార సంఘపు పార్టల్ కమిటీ సమావేశాలు జులై 7, 8, 9వ తేదీలలో జరిగాయి. కేంద్ర సభ్యులు, రాష్ట్ర సభ్యులు సమావేశమై ఈ వర్షపక్ష సమావేశంలో జులై 25వ తేదీన 'నిరాహార దీక్షఉద్యమాన్ని' పార్లమెంటుముందు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ ఉద్యమాన్ని తమ కోరికలు అన్నీ అంగీకరించేదాకా కొనసాగించాలని నిర్ణయించడం జరిగింది.

ఆయా రాష్ట్రాలలోకూడా రాష్ట్ర స్థానిక సభ్యులు ఇలాంటి ఉద్యమాలని ఒకేసారి ప్రారంభించనున్నారని అఖిల భారత స్వర్ణకార సంఘ కార్యదర్శి శ్రీ అంబాజీ గోష్టిలో ప్రసంగిస్తూ అన్నారు. ప్రముఖ బంగారంకంపెనీలు నిబంధనలు తమ ఆశయాలు సాధించే విషయంలో సంపూర్ణంగా విఫలమైనాయని శ్రీ రామ అన్నారు.

ఆదివాసీ 20 లక్షల మంది స్వర్ణకారులను నిరుద్యోగులను చేయడమే కాక బంగారం ధరను పెంచి అనేక రకాల కొత్త సమస్యలను తెచ్చిపెట్టిందని అన్నారు.

ఈ నిబంధనలను అమలుజరపడానికి 80 వేల రూపాయలను ప్రభుత్వము ఖర్చు చేయటం జరిగిందని, ప్రతి సంవత్సరం విక్రయ పన్ను, ఆదాయపు పన్నుల ద్వారా వచ్చే కోట్ల రూపాయలుకూడా దీనివల్ల నష్టపోతున్నాయని కూడా శ్రీ రామ వివరించారు.

ప్రస్తుతం ప్రణాళికాయం ఉజ్జాగారము కంపోలు నిబంధనలకుపూర్తిగా వ్యతిరేకంగా వున్నదని, అందుకనే దీన్ని నిర్మూలించడమే కాక మా సంఘం కూడా భవిష్యత్తును నిర్ణయించడానికి ఏర్పాటుచేసిన అధికార సంఘమువట్ల కూడా విముఖతను తెలియజేస్తున్నందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్ల తేదీ పొడిగింపు

హైదరాబాదు, జులై 11

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులకు అప్లికేషన్లు పెట్టుకొనడానికి గడువు తేదీని జులై 18వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని ఒక పత్రికా ప్రకటనద్వారా విశ్వవిద్యాలయ అధికారులు తెలియజేస్తున్నారు.

కాని ఏ. యు. సి., బి.ఇ. 1/8, 1/5, పెట్రోలజీ కోర్సులకు మాత్రం ఇది వర్తించదు.

చిన్నగొలనువద్ద సంఘర్షణలో ఇరువురి మృతి

హైదరాబాదు, జులై 11

గుంటూరు జిల్లాలోని చిన్నగొలను గ్రామంలో ఇరువర్గాల నడుమ చెలరేగిన కొట్లాటలో ఇద్దరు మరణించినట్లు అరుగురికి గాయాలు జరిగినట్లు ఇక్కడికి అందిన ఒక అధికార వార్తనుబట్టి తెలుస్తున్నది.

ఎనిమిది మంది సభ్యులుగల ఒక బృందం తిరిగి వస్తూండగా, గత కొన్ని రోజులుగా జరిపబడి కక్షకట్టిన ఇరుకోర దండు వెనుదొక్కిన ఫలితంగా ఈ ప్రమాదం జరిగింది.

సిరియాలో గూఢచారి ఉరితీత

డెమాస్కస్ జులై 11

ఇజ్రాయిల్ గూఢచారిగా వ్యవహరించిన నేరానికి పాలస్తీనా కాంతి శిక్షకుడిని డెమాస్కస్‌లో ఒక బహిరంగ ప్రదేశంలో ఉరితీశారు.

అదే నేరానికిపాల్పడిన మరో ఇద్దరు సిరియన్లను కూడా కాల్చి చంపివేయడం జరిగింది.

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

రామగుండం కార్బన్‌జేపన కర్మాగారం: బోధన్ కాగితం మిల్లు

హైదరాబాద్, జులై 11

నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రశ్నోత్తరాల శాలములో శ్రీ పరమేశ్వరరావు, శ్రీ సత్యనారాయణకు సమాధానమిస్తూ. రామగుండములో కర్బన్ పరిశ్రమ నున్న కార్బనయిడ్ కర్మాగారాన్ని వెలలేల్చే పథకాన్ని సింగరేణి బొగ్గుగనుల సంస్థ పరిశీలిస్తున్నదని చెప్పారు. ఈ పథకాన్ని ప్రాంతీయ పరిశోధనా సంస్థ రూపొందించినది.

శ్రీ తెన్నేటి ముఖ్యమంత్రి సమాధానమిస్తూ బోధన్‌లో 100 టన్నుల కాగితం ఉత్పత్తిచేసే కర్మాగారం నిర్మాణం సంతృప్తికరముగా సాగుతున్నదని చెప్పారు. ఈ కర్మాగారానికి రా. 9 కోట్లు అవసరమవుతున్నది.

శ్రీ గున్నయ్యకు పరిశ్రమల మంత్రి డా. యమ్. చెన్నారెడ్డి సమాధానమిస్తూ ప్రభుత్వోద్యోగులకు వేతన పొదుపు పథకం తప్పనిసరిగా వర్తింపచేయడము సాధ్యముకాదని, రాష్ట్రంలోని భీమా కార్పొరేషన్ శాఖ సహాయముతో మూతమే నిర్బంధ భీమా పథకం అమలు చేయవచ్చునని చెప్పారు.

శీఘ్రమే టిక్ మంజూరు జరిపిస్తూ ఖాదీ పరిశ్రమలతోడుకు 1961 మంది కొందరు తోడ్డు మంజీనత్యులు పెద్దమొత్తములో బాకీ ఉన్నారని, అది ఇంతవరకు తెల్లచేయలేదని చెల్లడించారు.

ఆతరువాత మంత్రి డా. యమ్. చెన్నారెడ్డి, శ్రీ పరమేశ్వరరావు అల్పకాల ప్రశ్నోత్తరాలకు సమాధానమిస్తూ రాష్ట్రప్రభుత్వోద్యోగుల వేతన కర్రాయలు సంఘము తన నివేదికను జూన్ 1967లోగా నివేదించడానికి లాన్ని పొడిగించమని ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు.

అఖిల భారత సర్వీసుల ఎంపిక కార్యక్రమాల అమలు పరిశీలనకు ఉపసంఘం

నియమిత సమస్థుల శాసన మండలిలో శ్రీమతి సదాలక్ష్మి వెల్లడి

హైదరాబాద్, జులై 11

వివిధ కొండజాతుల సంక్షేమ శాఖల్లో, కమిటీలు చేసిన సిఫార్సులను ఎంత వరకు అమలు చేయడము జరిగిందో పరిశీలించే నిమిత్తం కొండజాతుల సంక్షేమ సలహా మండలి మంత్రి ఒక ఉపసంఘాన్ని నియమించగలమని నేడు శాసనమండలిలో సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి వెల్లడించారు.

రాష్ట్రంలో కొండజాతుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో దర్యాప్తు జరపడానికి ఒక అధికార సంఘాన్ని నియమించాలని శ్రీ పి. హెచ్. అప్పయ్య ప్రవేశపెట్టిన అధికార తీర్మానానికి అనుగుణంగా మంత్రిణి పై ప్రకటన చేశారు. ఆ తర్వాత అధికార తీర్మానం ఉపసంహరించుకోవడము జరిగింది.

ఈ విశదీకరణ ఉపసంఘంలో ఉభయ శాసన సభల నుండి కొందరు సభ్యులను నియమించగలమని, కొండజాతుల సంక్షేమ కార్యక్రమాలను త్వరితముగా పటిష్టంగా అమలు చేయడానికి ఈ ఉపసంఘం సూచనలుకూడా చేయగలదని శ్రీమతి సదాలక్ష్మి వివరించారు.

శ్రీ యస్. డి. ప్రసాదరావు (క) ఈ తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ స్వాతంత్ర్యం లభించి రెండు దశాబ్దాలు గడిచినా కొండజాతుల స్థితి యథాపూర్వముగా ఉందని, వారి ఆర్థిక-విద్య- సాంస్కృతిక అభివృద్ధి విషయములో కనీస కార్యక్రమాలు కూడా అమలు చేయలేదని, అధికారులు కొండజాతుల అభివృద్ధిని మానుభూతితో కాకుండా నిర్లక్ష్యంతో అమలు చేస్తున్నారని విమర్శించారు.

శ్రీ ఎస్. సోమయాజులు (గిరిజన యేట్స్) కొండజాతుల వారు ఇంకా తమ పురాతన ఆదిమ విశ్వంలోనే జీవిస్తున్నారని చెప్పారు.

కొండజాతుల సత్వర అభివృద్ధికి ప్రత్యేక పాఠశాలలు, సహకార సంస్థల స్థాపన, ఆ కొండజాతులు నివసించే ప్రాంతాల్లో కమ్యూనికేషన్లను పెంపొందించడం అవసరమని సభ్యులు కోరారు.

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె:

బేషరతుగా విరమించాలని మంత్రి శ్రీగురుమూర్తి విజ్ఞప్తి

హైదరాబాద్, జులై 11

మాచెర్ల సిమెంటు కర్మాగారములో జూన్ 16 నుండి సమ్మె చేస్తున్న కార్మికులు బేషరతుగా సమ్మె విరమించవలసిందని నేడు శాసన సభలో కార్మిక మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి విజ్ఞప్తి చేశారు.

ఐ. యన్. టి. యు. సి; ఎ. పి. టి. యు. సి. కార్మిక సంఘాలకు సహకరించి కార్మికులను సమ్మె విరమించవలసిందని సలహా ఇవ్వవలసిందిగా కూడా మంత్రి అభ్యర్థించారు.

మాచెర్ల సిమెంటు కర్మాగారంలో పని జరిగిపోవడమువల్ల సిమెంటు ఉత్పత్తి కాగా పడిపోయింది. వాగ్దాన పాగర్‌కు సిమెంటు సరఫరాచేసే ఏకైక కర్మాగారము ఇదేకావడము మూలాన ప్రజలకు పనికూడా తెప్పింటున్నదని కర్మాగారం యజమానులు నష్టముకూడా వస్తున్నదని శ్రీ గురుమూర్తి వివరించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ పూల సుబ్బయ్య ప్రవేశపెట్టిన శాల్ అలెవన్స్ తీర్మానానికి సమాధానముగా మంత్రి ఈ ప్రకటనచేశారు.

కార్మికుల సమ్మె చట్ట విరుద్ధమని, ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని, కార్మికుల కోర్కెలపట్ల వొప్పించడానికి కృషి జరుగుతూ ఉండగానే కార్మికులు సమ్మె ప్రారంభించారని మంత్రి పేర్కొన్నారు.

తాము ఫ్యాక్టరీ కార్మిక సంఘాల నాయకులతో సంప్రదింపులు జరిపామని, ప్రస్తుతము కార్మికులు తమపాటికి తమ ఇళ్లలోనే వుండాలనీ, ఏకే పూర్వం మేనేజిమెంటు అంగీకరించిన కోర్కెలనైనా కనీసము అమలుచేస్తే తాము సమ్మె విరమించగలమని కోరారని మంత్రి చెప్పారు. కాని కార్మికుల తొందరపాటు విధానాలకు నిరసనగా ఆవిధంగా చేయలేకపోయారని చెప్పారు.

కార్మికులు సమ్మెకు పిలుపునిచ్చి ఇప్పటికి 30 రోజులు అయినప్పటికీ ఇంకా ఎందుకు పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణం ఎవరు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణం ఎవరు? అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఏర్పడడానికి కారణం ఎవరు? అని ప్రశ్నించారు.

పక్షి పాకిస్తాన్ దుండగుల కవ్వింపు చర్యలు

పౌష్టికాహారాభివృద్ధికి శాస్త్రవేత్తల కృషి

రాష్ట్రంలో ప్రత్యేక సభానికి గవర్నర్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాదు జులై 11

పౌష్టికాహార ప్రచారానికి, పేదలకి సహాయకారి కావడానికి భారత దేశ పౌష్టికాహార సంఘము నేడు దాని వేడు పౌష్టికాహార శాస్త్రవేత్తలు అంతర్జాతీయ, అంతర్జాతీయ సమావేశాలు వైజ్ఞానిక సమాజ తదితర సమావేశాలు ఏర్పాటుచేయడమే కాక విదేశాలనుండి ప్రముఖ వైజ్ఞానికులను ఆహ్వానించి ఉపన్యాసాలు, అభివృద్ధి పథకాలు నిర్మించి పౌష్టిక శాస్త్రాభివృద్ధికి దోహదకారి కావాలన్న ప్రధాన ఆశయాలతో ఈ సంఘం ప్రారంభించబడింది.

రాష్ట్రగవర్నరు శ్రీ కట్టంశాను పిళ్ళై ఈ సంఘానికి ప్రారంభోత్సవం జరిపారు ఈ పౌష్టికాహారాన్ని గురించి ప్రజలకి తెలియజేయవలసిన ఆవశ్యకత చాలాఉందని అందుకని ప్రయోగాల ద్వారా లభ్యమైన ఫలవంతమైన ఫలితాలని వివిధభాషలలో పుస్తకాల రూపంలో ముద్రించి ప్రచారం చేయాలని గవర్నరు సూచించారు. తొలుత డా॥ పి. ఎస్ కర్మామతిథులని ఆహ్వానించారు. న్యూట్రిషన్ రిసెర్చ్ లాబొరేటరీ డైరెక్టరు శ్రీ వి. గోపాలన్ ఈ సంఘానికి అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

మేనేజిమెంటు బేషరతుగా సమ్మె విరమించాలని పట్టుబట్టివదని శ్రీ గురుమూర్తి స్పష్టీకరించారు.

ఇమ్ఫాల్, జులై 11

పశ్చిమాన్ పాకిస్తాన్ దుండగులు ప్రవేశించి కాల్పులు జరిపి ఒకరిని గాయపరిచి ఒక ఆవును దొంగిలించుకొని పారిపోయినట్టు ఇక్కడికి అందిన ఒక వార్తనుబట్టి తెలుస్తున్నది.

నౌమేరా సరిహద్దు ప్రాంతంనుండి అందిన వార్తనుబట్టి పైన్‌గన్సు తదితర ప్రజలు సామ్‌గిలను ఒక గుంటలో పాతిపెట్టబడినా తెలుపకి తీయడము జరిగినదనీ తెలుస్తున్నది. ఆ సామ్‌గిలమీటి మీదా పాకిస్తాన్ గుర్తులు వున్నాయి.

కాశీరి దగ్గర జరిపిన కాల్పులలో ఒక వ్యక్తి గాయపడ్డాడు; పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

క్రమశిక్షణ విద్యార్థి సంఘాలబాధ్యత

శ్రీ యం. వి. రాజగోపాల్ ఉద్బోధ

వరంగల్, జులై 11

ఉపాధ్యాయుల హితబోధలతో, మార్గదర్శకత్వంలో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ద వలసిన బాధ్యత విద్యార్థి సంఘాలపై వున్నదని జులై 9వ తేదీన వరంగల్‌లోని ఆంధ్ర విద్యాభివర్ధిని ఉన్నతపాఠశాల విద్యార్థి సంఘం వార్షికోత్సవ సందర్భములో విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యం. వి. రాజగోపాల్ అన్నారు.

విద్యార్థుల క్రమశిక్షణ శాస్త్రీయ కార్యక్రమాలను అభివృద్ధిపరుస్తూ పాఠశాల అభివృద్ధికి కారకులయిన ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను శ్రీ రాజగోపాల్ ప్రశంసించారు.

కల్వకుర్తి పంచాయత్ సమితి సమావేశం

మహబూబ్‌నగర్ జూలై 11

కల్వకుర్తి పంచాయత్ సమితి ప్రత్యేక సర్వసభ్య సమావేశం శ్రీధర్ గోపాలరెడ్డి అధ్యక్షతలో జూన్ 30న కల్వకుర్తిలో జరిగింది.

ఈనమావేశం ప్రతిపాదించి తైమంగ్ స్థానిక ఒకటవరకం పరిత్తవాలను గురించి సభ్యులకు వివరచడం కోసం ఏర్పాటు చేయబడింది.

జిల్లా వ్యవసాయాధికారి, సహకార సంస్థల డిప్యూటీ రిజిస్ట్రార్ జిల్లా హెల్తుఆఫీసర్ ఈ సమావేశములో పాల్గొన్నారు. వ్యవసాయ పద్ధతులను, ఋణ సౌకర్యాలను, కలరా నిరోధక విధానాలను గూర్చి పై అధికారులు వివరించారు.

కల్వకుర్తి జిల్లాలోని కాటక పరిస్థితులపై చర్చలుజరిపి సభ్యులు ఈ ప్రాంతాన్ని క్షామ ప్రాంతముగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరాలని తీర్మానించుకున్నారు. గ్రామము లేక అంతర్యాకముగా తప్తున్న పశువులకోసం ప్రభుత్వం నుండి కొన్ని నిధులను కోరాలని తత్కాలిక ఉపాయ సమూళ్ళను నిలుపు చేయాలని కూడా తీర్మానించారు.

దాదాపు పాలుగయిదు వందల మంది ప్రజలు వివిధ గ్రామాల నుండి వచ్చి సమితి కార్యాలయం వద్ద సమావేశమై కల్వకుర్తి సమితి అధ్యక్షునికి దరఖాస్తులు పెట్టుకున్నారు.

వర్షాభావం వల్ల ఈ ప్రాంతంలోని వ్యవసాయ దారులు విపరీతముగా బాధపడుతున్నారు.

చైనా కమ్యూనిస్టు ప్రచార శాఖాధిపతి తొలగింపు

పెకింగ్, జూలై 11

చెయిరా ప్రభుత్వ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి లూటింగ్‌యీ పార్టీ పోలీసు తగ్గించారు. వీరు కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు. వీరు కమ్యూనిస్టు పార్టీ ప్రచార శాఖాధిపతిగా పనిచేస్తున్నారు.

ముఖ్యముగా ప్రచార శాఖలో ఉన్నవారిని తొలగించారని తెలియవస్తున్నది.

వీరిస్థానములో జావోమాను నియమించబట్లు భావించ బడుతున్నది.

నేటి పార్టీ వ్యతిరేక మేధావిని అన్న అట్టలను తొలగించబడిన మేధావులు కట్టుకోవలసి వస్తున్నదని తెలియవస్తున్నది.

విమానప్రమాదములో అరుగురి మృతి

కైరో, జూలై 11

అలెగ్జాండ్రియాకు 15 మైళ్ళదూరములో ఉన్న ఎడారి ప్రాంతములో 2 మిలిటరీ విమానాలు గుద్దుకొని కూలిపోవడం సంభవించింది.

ఆ రెండు విమానాలకు సంబంధించిన వయుమానికులు తదితర వ్యక్తులు మొత్తం అరుగురు మరణించినట్టు తెలుస్తున్నది.

గంగానాపూర్ స్టేషన్ ను డీబియ్యం అపహరణ యత్నం

కలకత్తా, జూలై 11

ఇక్కడికి 84 కిలోమీటర్ల దూరాన ఉన్న గంగానాపూర్ రైల్వే స్టేషన్ మంచి బియ్యం దొంగిలించాలని ప్రయత్నించిన కారణంగా పోలీసులు ఒక గుంపును ఆటకాయించారు. పోలీసులకు, తగుంపునకు మధ్య జరిగిన ఘర్షణలో 12 మంది పోలీసులు ఒక ఇన్స్పెక్టర్ గాయపడినారని తెలుస్తున్నది.

పోలీసులు అగుంపుమంది 80 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనంచేసుకున్నారు.

సరిహద్దు గాంధీతో భారత ఉపరాష్ట్రపతి సమావేశం

కాబూల్, జూలై 11

ప్రస్తుతం అఫ్‌గనిస్తాన్‌లో పర్యటిస్తున్నభారతఉపరాష్ట్రపతి డా॥జాకీర్ హుసేన్ నిన్న ఫ్రాంటియర్ గాంధి ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌ను ప్రత్యేకముగా కలుసుకున్నారు.

కొన్ని నెలల తరువాత తిరిగి కలుసుకొన్న ఈ ఇద్దరి నాయకులకు నిన్నటి రోజు స్మరణీయమైనది. ఇద్దరు మొదటిలో ప్రేమతో గాఢాలింగనం చేసుకొని పలకరించుకున్నారు.

ఆ తరువాత ఇద్దరు నాయకులు ఏకాంతంలో అనేక ముఖ్యాంశాలు ముచ్చటించారు. ఉప రాష్ట్రపతి సరిహద్దు గాంధి ఒక శాలువ, మామిడి పండ్లు కొన్ని పుస్తకాలు కానుకగా ఇచ్చారు.

లాంధ్రమాస పరాభవ సం॥
ఆషాఢ కృష్ణ నవమి
సా 5-27 అశ్విని ప 8 36
ఉద 11-13 మౌ: 1 వరకు
పునఃరాత్ర 1-44 మౌ: 3-25 వరకు
(శాలివాహనశకము: 21-4-1888)
18-7-1966 మంగళవారము

గోల్కొండ పత్రిక

రిజి నెం. 35280

హైదరాబాద్ జూలై 18 మంగళవారం

డాక్టర్ సుకర్నో

(శ)

గత సంవత్సరం సెప్టెంబరులో ఇండోనీషియాలో విప్లవం వచ్చింది ఇది అధ్యక్ష అనుకూల విప్లవమని కమ్యూనిస్టులూ, విప్లవ అనుకూలురూ అన్నారు. వీరు కమ్యూనిస్టులు; ఇది అధ్యక్షులు డా॥ సుకర్నోకు వ్యతిరేకంగా జరిగిందని ఇపుడు అధికారం చలాయిస్తున్న జనరల్ సుహార్తో సైనిక వర్గం వారన్నారు.

ఏమైనప్పటికీ ఇండోనీషియా సైనిక నాయకత్వంలో రెండు వర్గాలవారున్నారన్నదిమాత్రం వాస్తవం. ఒక వర్గం కమ్యూనిస్టు అనుకూలురూ; మరొక వర్గంవారు కమ్యూనిస్టు వ్యతిరేకులు.

ఈ విప్లవం జరిగేవరకూ ఇండోనీషియాలో డా॥సుకర్నో మాటకు ఎదురులేదు. వీరు దేశంలోని వివిధ వర్గాలవారిని కూడగట్టి ఒక్కప్రాంతీమీద నడిపించారు. పైగా ఆగ్నేయ ఆసియా రాజకీయ రంగంలో డా॥ సుకర్నో ప్రభావ వాయకులలో ఒకరుగా రూపొందారు.

వీరు కాస్మోదతులేకాక వాక్చాతుర్యం కూడా కలవారు. వీరి ఉపన్యాసాన్ని ప్రజలు ఎంతో ఆసక్తితో వింటారు. తన ఉపన్యాస ధోరణితో ప్రజలను సమ్మోహితుల చేసుకోగల సమర్థులని ప్రతీతి.

అమెరికా అప్పులను తీసికొంటూనే అమెరికా వ్యతిరేక విధానాలను డా॥ సుకర్నో అవలంబించారు. మలేషియా అవతరణను ఆదినుండీ వ్యతిరేకించారు. పైగా దీనిని అణచివేయుటకు కంకణం కట్టుకుని పనిచేశారు. చివరకు ఇండోనీషియా ఐక్యరాజ్యసమితి నుండి ఉపసంహరించుకొంటుందని కూడా ప్రకటించారు.

వీరి విధానాలను అనుసరిస్తున్న కాలంలో ప్రస్తుత సైనిక వర్గానికి ఈ విధానాలు నచ్చకపోయినా వ్యతిరేకించ సాహసించలేదు.

ఈవిధంగా డాక్టర్ సుకర్నో దాదాపు పదిహేనేండ్లు మకుటంలేని రాజులా వ్యవహరించారు.

సెప్టెంబరు విప్లవం ఇంతటి నాయకుని పతనానికి దారి తీసింది.

గొంతుమీద కత్తిపెట్టి ప్రభుత్వ నిర్వహణాధికారాన్ని జనరల్ సుహార్తో హస్తగతం చేసుకొన్నాడు.

డా॥ సుకర్నో కమ్యూనిస్టు వ్యతిరేకి కాడు; సుహార్తో వర్గం కమ్యూనిస్టులను వేటాడుతూంటే, డా॥ సుకర్నో చూస్తూవున్నారు. చివరకు కమ్యూనిస్టులే సెప్టెంబరు సంఘటనలకు కారణమని ప్రకటించారు. తన మంత్రివర్గంలో సభ్యులుగా వున్న కమ్యూనిస్టు నాయకులు ఐదుగురు శాస్త్రి వేతనకూడా ఖండించలేదు. దేశమంతటా దాదాపు ఐదు లక్షల మంది కమ్యూనిస్టులను జనరల్ సుహార్తో మద్దతునిస్తున్నటు పరిశీలకులు భావిస్తున్నారు.

తన అభీష్టానికి వ్యతిరేకంగా తమను అగౌరవపరచే విధానాలు, జనరల్ సుహార్తో వర్గం మద్దతుతోనే జరుగుతున్నా, డా॥ సుకర్నో సహించారు. అన్నిటినీ మౌనముగా, పదవికి అంటిపెట్టుకుని కూర్చున్నారు

ఇంతచేసిన పైనిక ముఖ్యుడా॥ సుకర్నోను పూర్తిగా పెరికివేయ లేకపోవుటకు కారణం వున్నదంటున్నారు. మధ్యజావాలో వీరికి బలమైన స్థానం ఉన్నదనీ, వీరిని తొలగించితే, సైనిక వర్గనాయకులు కొంత ప్రతిఘటనను ఎదుర్కొనవలసివస్తుందని వెనుకాడుతున్నటులు తెలియవస్తున్నది. ఈ భయమేలేకపోతే ఈపాటికి వీరికి ఉద్వాసన జరిగి ఉండేది.

పై వివరణామాలను చూచినపుడు ఒకపుడు ఏకైక జాతీయ నాయకుడుగా వెలిగిన డా॥ సుకర్నో, నేడు జనరల్ సుహార్తో సైనికవర్గం చేతిలో బందీగామారినటుల స్పష్టమవుతుంది. ఒకప్పుడు తమ అనుసరించిన విధానాలకు స్వస్తిచెప్పి తద్వ్యతిరేక విధానాలను జనరల్ సుహార్తో అనుసరిస్తున్నా అధికారపీఠంలో కూర్చుని వాటికి ఆమోదముద్రలు వేస్తున్నారు డా॥ సుకర్నో.

తాను వ్యతిరేకించిన విధానాలను అనులు జరుపుతున్నా జనరల్ సుహార్తోతో కలిసి పనిచేస్తూనే ఉన్నారు. తమకు వ్యతిరేకంగా పెద్దయెత్తున ప్రదర్శనలు జరుపుతున్నా, వాటి విరోధంగా జనరల్ సుహార్‌తో ప్రోత్సహిస్తున్నా డా॥ సుకర్నో మిన్నకున్నారు అధికార పీఠం వదలలేదు.

ఇందుకు కారణం అధికార వ్యామోహమో, కొందరన్నట్లు సమయంకోసరకు ఎదురుచూస్తూ శాస్త్రీయంగా తలపంచారో!

క్షేత్రి సమాచారం

అధిక ఆదాయము యిచ్చేగల ఓ కొత్త పైరు

మన దేశములో అలవా పాలవా లేకుండా పెరిగే బరకపు కలుపు మొక్కలకు మన దేశములోనే గాకుండా యితర దేశాలలో కూడా గిరాకీ వచ్చివడింది.

"సర్వగంధి" అనే మొక్కలను పనికి రాని కలుపు మొక్కలుగా పరిగణించ అవసరములేదు. ఈమొక్కలను సాగు చేస్తే ఇప్పుడు దోసిళ్ళకొద్దీ డబ్బు లభిస్తుంది.

"సర్వగంధి" వేళ్లు, కాండభాగములు, ఆకులలో తయారు చేసిన మందులు పాముకాటుకు, మెదడు జబ్బులకు, కాన్పు జబ్బులకు, రక్తపు పోటుకు అమోఘంగా పని చేస్తున్నాయి.

అందుచే ప్రపంచమంతటా ఈ సర్వగంధి మొక్కలకోసం గిరాకీ యేర్పడింది.

ఇతర వ్యాపార పంటలను పండించినట్లుగానే "సర్వగంధి" పైరును పెంచి అధిక ఆదాయాన్ని రాబట్టవచ్చును. అయితే ఈ పైరు చక్కగా పెరగటానికి కొన్నిచోట్ల అర్థికపరిస్థితి అవసరము లోతగు యిసుక గరుములుగాని, ఎక్కువ పాళ్ళలో యిసుకవున్న రేవడి భూములుగాని "సర్వగంధి" పెంచడానికి అనువయినవి.

విత్తనాల ద్వారాగాని, కాండపు మొక్కల ద్వారాగాని "సర్వగంధి" ప్రవర్ధనము కొనసాగించవచ్చును. కేరళ రాష్ట్రములో కలాడి అనేచోట ప్రభుత్వము సర్వగంధి తోటలను పెంచుతున్నది. అచటి అనుభవాన్ని ఇట్టి కాండపు మొక్కలు, విత్తనాలు రెండూ అమ్మే పథకములో విత్తనాలనే వాడుటమంచిదని తేలింది. విత్తనాలను దళ్లి పెంచిన పైరు నుండి లభించే సర్వగంధి వేళ్లు మేలు రకమయినవిగా వున్నాయి.

అనువయిన వాతావరణపరిస్థితులు నేలలువుంటే రైతులు సర్వగంధిని పెంచి అధిక ఆదాయాన్ని పొందవచ్చు!

విత్తిన సమయానమయాలనుబట్టి పసుపు దిగుబడి....

పసుపు వాటిన సమయానమయాలను బట్టి ఆపైరు ఎక్కువగా గాని, తక్కువగాగాని లభిస్తుంది. ముఖ్యంగా ప్రధానచిలవలనుండుగానున్న వాటిని గనుక విత్తనము కొరకు వాడినట్లయితే వాటిన సమయాన్నిబట్టి దిగుబడి లభిస్తుందనేది కూడా తేలింది.

ఆంధ్రప్రదేశ్‌లో పెద్దపల్లి (గుంటూరు జిల్లా)లో గల పసుపు పరిశోధన కేంద్రములో యీవిషయములో జరిపినపరిశోధనలమూలముగా తెలుగుగామన్న ప్రధాన చిలవ దుంపలను జులై మాసపు మొదటి వారములో నాటుట ఉత్తమంగా వుంటుందని తెలియవస్తున్నది. ఆ తరువాత రెండు వారాలు ఆలస్యముగా వాటి నప్పటికీ దిగుబడి చాల వరకు తగ్గిపోతున్నట్లు తేలింది.

అయితే తల్లి దుంపలను గనుక రెండేసి ముక్కలుగా కోసి నాటి విత్తనముగా ఉపయోగించినట్లయితే జులై మొదటివారం నుండి ఆగస్టు మొదటివారములోపలఎపుడునాటినా భరబాలేదు.

ఇక జులై మొదటివారములోనే ప్రధాన చిలవదుంపలను, అలాగే తల్లి దుంపల ముక్కలను నాటినపుడు రెండింటి విషయములో నూ దిగుబడులు అధికంగా లభించాయి. ఏ పరిస్థితులలోనయినా, ఏ అవాంతరాల మూలముగానయినా నాటుట ఆలస్యమవుతుందనుకున్నపుడు తల్లిదుంపలనే ముక్కలుగానేసి విత్తనముగా వాడుట లాభదాయకంగా వుంటుంది.

"మలబారీ చింత" చెట్టు మంచి లాభాలనిస్తుంది

మంచి లాభాలనిచ్చే మలబార్ (కాడచింత చెట్టు గార్సినియా రేంబోగియా)ను గురించి మన వాళ్లంతగా పట్టుగలు ఇది ఆర్థికపరమైన కోస్తా ప్రాంతాలలోను హిమాలయాల తరియలలో 4000 అడుగుల ఎత్తువరకూ పెరుగుతుంది.

మలబార్ చింత విత్తనాలను పప్పులో వేస్తారు. వర్షాకాలములో అ మొక్కలకు పూతలు పడేళ్ళకు ఇది కాయనిస్తుంది.

ఈచెట్టు యొక్క అన్ని భాగాలూ ఉపయోగకరమయినవి. దీని తొడలు నుండి వచ్చే పసుపు రంగు జిగురునుండి పెయింట్ చేస్తారు. దీని తొడలూ వేళ్ళూ కూడా ఔషధాలలో వాడుతారు. అగ్గిపుల్లలు "స్లీపర్లూ" చేయడానికి దీని కొయ్య పనికొస్తుంది.

దీనిపండ్లను ముక్కలుచేసి ఎండబెట్టి నిల్వచేస్తారు అవుడా పండ్ల ముక్కలను చేపలను నిల్వచేయడానికి వాడుతారు. ఈ పండును చిత పండుకు బదులు కూడా వాడవచ్చును. ఇది మనుష్యులకూ, జంతువులకూ వచ్చే అనేక వ్యాధులను నయం చేస్తుంది. ఎండబెట్టిన చెక్క (గుజ్జు)ను బంగారము, వెండి పాలిష్ చేయడానికి ఉపయోగిస్తారు దీని విత్తనాలనుండి వనస్పతి తయారవుతుంది.

పండ్ల మొక్కలు నాటడానికి సాధనం

పండ్లతోటలుగలవారు పండ్ల మొక్కలను నాటడానికి సాయపడే సాధనం ఒకటి రూపొందించబడింది.

ఇప్పుడు మొక్కలను పెళలించడానికి పారలు మొదలయిన పనిముట్లను ఉపయోగిస్తున్నారు. ఇందు మూలముగా మొక్కవేళ్ళు దెబ్బతింటాయి. ఇందుకు యెక్కువ శ్రమ అవసరము అవుతున్నాయి.

కేవలము పాతి రూపాయల వెలకలిగిన ఈ సాధనము మొక్కలను నాటి వేళ్ళ చుట్టూర వున్న మట్టిని సమం, వేళ్ళకేమాత్రము హాని కల్గకుండా వెళ్ళగిస్తుంది. ఇట్లా తీసినందువలన మొక్కలు నాటబడిన క్రొత్త తోట అతిత్వరగా వేళ్ళూని బాగా పెరుగుతుంది ఈ సాధనము నడపడానికి ఒక మనిషిచాలు.

దీనిని కోయంబత్తూరులోని వ్యవసాయ కళాశాలవారు సృష్టించారు.

సంకర జొన్నను కాస్త్రితోటగా వేస్తే లాభం వస్తుంది

సంకర జొన్నను కాస్త్రి పైరుగా వేస్తే మామూలు పైరుకన్న ఎక్కువ రెట్లు ఎక్కువ ధాన్యం వస్తుంది అని కోయంబతూరులో జరిగిన పరిశోధనలు తెలిపాయి.

ఈ పరిశోధనలలో ఫిలిపరిలో విత్తన జొన్న పైరును "కి" లో కోశారు. అరెకిమీద నెటిమీటర్ల ఎత్తు మోళ్ళను వదిలి పైభాగము మాత్రం కోశారు.

మొదటి పైరుకు హెక్టేరుకు 60 కిలోల నత్రజని 80 కిలోల పాటాషు తొవ్వుచ వేశారు. కాస్త్రి పైరుకు 30 కిలోల నత్రజని తొవ్వుచ వేశారు ఈ కాస్త్రిపైరను 80 రోజుల తర్వాత అగస్టులో కోశారు యం యస్. — ఇ. యస్. 84 అన్న ఈ జొన్న రకం అత్యధిక దిగుబడిని — హెక్టేరుకు 8850 కిలోలను ఇచ్చింది.

జొన్న తర్వాత ప్రతి వేయదలచుకుంటే (నుచానురాష్ట్రములో పలె)- ఇట్లా కాస్త్రి తోట వేయడము అడ్డు కాదు.

(యఫ్ ఇ యు)

శాంతిరక్షణలో అలీన రాజ్యాల పాత్ర

బ్రియోనీ విందులో భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, యుగోస్లావియా అధ్యక్షులు టిటో వివరణ

బ్రియోనీ, జూలై 11.

భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ బ్రియోనీనుండి బ్రియోనీకల్చారు పూలా వైనిక విమానాశ్రయం లో యుగోస్లావియా అధ్యక్షులు; తదితర నాయకులు భారత ప్రధానికి స్వాగతమిచ్చారు.

భారత ప్రధాని కెట భారత ప్రభుత్వ విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌కూడా ఉన్నారు.

"భారత ప్రధాని - గౌరవార్థం విచ్చు యుగోస్లావియా అధ్యక్షులు టిటో ఏర్పాటుచేశారు. ఈ విందు సందర్భములో ప్రసంగిస్తూ బియాన్నాం పరమపదను పత్వరం పరిష్కరించాలని అతిమతాన్ని వ్యక్తపరచారు.

అలీన రాజ్యాలు శాంతిరక్షణకు పాటుపడాలని భారత ప్రధాని సూచించగా, అంతర్జాతీయ విభేదాలను పరిష్కరించవలసిన అవసరాన్ని టిటో అన్నారు.

బియాన్నాం పేరెత్తకుండానే, కొన్ని దేశాలు విదేశాలలో అంతర్జాతీయ గానికి దిగాయని టిటో అన్నాడు. బియాన్నాం యుద్ధం యుద్ధనిస్తబ్ధతకు దారితీసే ప్రమాదం ఉన్నది కనుక అట్టి ప్రమాదం జరుగకుండా చూడాలన్నారు,

ఉభయదేశాల మధ్య సంబంధాలు పటిష్టం కావాలన్న భావాన్ని ఇద్దరు నాయకులూ వ్యక్తం చేశారు.

అర్థికాభివృద్ధి సాంఘిక మార్పులకు అలీ రాజ్యాలు పాటుపడాలన్నారు

అలీనకూటమి యొక్క ఇంతవరకూ ఉన్న అనుమానాలు తొలగిపోయాయనీ అవి శాంతివహించాలనీ, వ్యతిరేక వర్గాలను కలిపే వారధులనీ ప్రపంచ ఉద్రిక్తతనుతగ్గించే సాధనమనీ శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

బియాన్నాంలో సత్వరం శాంతి నెలకొల్పవలసిన అవసరాన్ని వివరిస్తూ భారత ప్రధాని ప్రసంగించారు.

యు ఏ,బందు సందర్భంగా కమ్యూనిస్టు యస్.యస్.పి.పక్షాల అరెస్టు

లక్నో, జూలై 11

ఉత్తర ప్రదేశ్ 'బంద్' జరుగబోయే సందర్భంగా నిన్న ఇక్కడ నిర్బంధ చట్టం అంతర్గతంగా కమ్యూనిస్టు ఎం.ఎల్.ఏ. శ్రీ జ్యోతిబాసు, రాజ్యసభసభ్యుడు సోషలిస్టునాయకుడు శ్రీ రాజనారాయణ్‌తోపాటు 41 మంది ఇతర వ్యక్తులను పోలీసులు అరెస్టుచేశారు.

రేపు జరుగనున్న యు ఏ. బంద్‌కు ముందే జాగ్రత్తచర్యలుగామరికొందరు కమ్యూనిస్టు, యస్ యస్.పి. పక్షాలను కూడా పోలీసులు నిర్బంధించారు.

భారత్ సహకారంతో కాబూల్‌లో శిశుఆసుపత్రి నిర్మాణం

డా. జాకిర్ హుసేన్ చేతనుస్థాపన

కాబూల్, జూలై 11

భారతదేశ సహకారముతో పండ్రెండు చిన్నపిల్లలకు అనువయిన ఆసుపత్రి కాబూల్‌లో ఉపాధ్యక్షులు శ్రీ జాకిర్ హుసేన్ సంకుస్థాపన చేశారు భారత్- అఫ్‌గనిస్థాన్‌ల మధ్య ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని సోదర భావచిహ్నంగా పేర్కొంటూ ఉభయ దేశాలమధ్యవున్న బలమైన బంధాన్ని సుదృఢం చేయాలనే మనోరథకు ఇది గుర్తుగా అని శ్రీ జాకిర్ హుసేన్ అన్నారు.

రాబోవు రెండు సంవత్సరాల్లో ఆసుపత్రి కావలసిన మందులు పరికరాలు భారతదేశం సరఫరా చేయగలదని. డాక్టర్లకు శిక్షణ కూడా ఇవ్వగలదని ఆయన చెప్పారు.

రాబోవు రెండుసంవత్సరాల్లో ఆసుపత్రి కావలసిన మందులు పరికరాలు భారతదేశం సరఫరా చేయగలదని. డాక్టర్లకు శిక్షణ కూడా యివ్వగలదని ఆయన చెప్పారు

మనపిల్లలు దీర్ఘాయుష్మంతులు, ఆరోగ్యవంతులు కావాలని మనమంతా కోరుకుంటాము. అలాగే ఈ పిల్లల ఆసుపత్రి నిర్మాణం త్వరలో పూర్తి అయితే అందిస్తామని, ఉభయ దేశాల సుధ్య సన్నిహిత సంబంధాలు ఉభయ దేశాల ఆర్థిక, సాంఘిక అభివృద్ధి దోహద మవుతాయని శ్రీ జాకిర్ హుసేన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

భారతదేశం ఇలాంటి రకాల ఆసుపత్రి నిర్మాణానికి సమీకరిస్తూ భారత దేశం చూపుతున్న సహృద్భావాన్ని ఆఫ్‌గనిస్థాన్ ఆరోగ్య మంత్రిణి శ్రీమతి సెట్‌లో ఏకైక స్త్రీ సభ్యురాలయిన కుమారి కుత్రా పోర్టాయి కృతజ్ఞత తెలియచేసింది.

తరచు చర్చలు జరుపుటకు నాజర్-శ్రీమతి గాంధీల నిర్ణయం

కైరో, జూలై 11

ప్రపంచ శాంతిరక్షణ, ఇతరదేశాల వ్యవహారాలలో జోక్యంలేకుండా సహజీవన సిద్ధాంతాన్ని అనుసరించటం అవసరమని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అక్కడ అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాజర్ నిన్న విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో సూచించారు

రెండు రోజులపాటు ఉభయదేశాల నాయకులూ చర్చలు జరిపిన తర్వాత ఈ సంయుక్త ప్రకటన జారీ చేశారు.

అక్టోబరు 21న జరిగిన అలీన దేశాల అధినాయకసమావేశానికి సమన్వయపడుతుందని భావించబడుతున్నది

నాజర్ భారతదేశం వచ్చినప్పుడు తిరిగి చర్చలను కొనసాగించాలని ఉభయ దేశాల నాయకులు నిశ్చయించారు.

ఆర్థిక, వాణిజ్య, సాంస్కృతిక, శాస్త్రీయ రంగాలలో ఉభయదేశాలూ కలిసి పని చేయాలని నిశ్చయించారు.

అధ్యక్షులు నాజర్ నాయకత్వాన అరబ్ అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు భారత ప్రధాని పూర్తి మద్దతు నిచ్చారు.

అధ్యక్షులు టిటోతో చర్చల సందర్భంలో కూడా వియత్నాం ప్రధాన సమస్యపస్తుందని భావించబడుతున్నది

జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్

రామంతపూర్, హైదరాబాద్-18 (ఆం.ప్ర)

ఈ ఇన్‌స్టిట్యూషన్‌లో మొదటి సంవత్సరంలో ప్రవేశమువై దరఖాస్తుచేసియున్న విద్యార్థులకు తెలియజేయునదేమనగా, వెనుకబడ్డ వర్గములకు 20 శాతం సీట్లు ఫీజుతో హ్యాండికాప్డ్ విద్యార్థులకు 3 శాతం సీట్లు రిజర్వేషన్‌కు ప్రభుత్వం మంజూరిచేసింది కావున ప్రభుత్వంచే గజిట్ ప్రకటించబడిన ప్రకారం వెనుకబడ్డ వర్గముల విద్యార్థులు, తహసీల్ దార్ ఎమ్. పి. తో ఎమ్. ఎల్. ఎ. చే యివ్వబడిన వెనుకబడ్డ వర్గపు ధృవీకరణ పత్రము మరియు జిల్లా నివాసపు సర్టిఫికెట్‌తోను మరియు ఫీజుతో హ్యాండికాప్డు విద్యార్థులు అసిస్టెంట్ సర్జన్ పదవికి తక్కువ కాకుండా మెడికల్ ఆఫీసర్‌చే యివ్వబడిన వర్టిఫికెట్‌తో తమ దరఖాస్తులు 18-7-1966 లోపు వ్రాత పూర్వకంగా ప్రిన్సిపాల్‌కు అందచేయవలసినదిగా కూడా తెల్పనైనది.

పి న్సిపాల్

ప్రకటన

హైదరాబాద్, నిజాంనగర్ జంటనగరాలలో 11-7-66 నుండి అమలు పరుస్తూన్న నిఘా కన్వెక్షనరీ ప్రొడక్ట్సుకు డిస్ట్రిబ్యూటర్లుగా మెసర్స్ ఫిలిప్స్ సేల్స్ అండ్ సర్వీస్ 883-9-87, గన్‌ఫౌండ్రి హైదరాబాద్ వారిని నియమించినాము

సేల్స్ అండ్ సర్వీస్ ఆఫీసర్
నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
హైదరాబాద్ (ఆం.ప్ర)



హైదరాబాదు

బుధవారము జులై 13

405.4 మీ (740 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-00 వందేమాతరం, వార్తలు, ప్రసార వివరణ, 6-10 భక్తి రంజని, 6-40 అరబిక్, 6-45 సూక్తి ముక్తావళి, 6-50 వాద్య గోష్ఠి: 7-00 తెలుగు, 7-15 డి. విమల, 7-45 శంకరరావు సితార్, 8-00 అంగ్లవార్తలు, 8-15 తెలుగు, 8-30 శంకరరావు సితార్, 9.00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

11-45 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-05 వర్షాకాల సమాప్తి.

మ॥ 12.30 కార్మికులకార్యక్రమం 1-00 సుహాసిని మాలిక, 1-30 అంగ్లవార్తలు, 1-40 చిత్రగీతి, 1-50 తెలుగు, 2-00 వాతావరణ సూచన లలిత సంగీతం: 2-10 ఉర్దూ, 2-20 కొన్నడ పాటలు, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం: ఆర్. శరణబల్లి, 5-50 పద్యపఠనం: సి. వారాయణరెడ్డి 6-00 అంగ్లవార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ).

